## ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించాలి



7లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం, 24, జులై 2024 8 పేజీలు

# బాబోయ్ ప్రయివేటు పాఠశాల..?

- విద్య హక్కు చట్టమా నీవెక్కడ..?
- చదువు సారేడు.. ఫీజులు బారేడు..
అరకొర చదువుతో ప్రయివేట్ ఉపాధ్యాయులు..
ఉన్నత అధికారుల పర్యవేక్షణ కరువు..
- విద్య అంగట్లో వ్యాపారమేనా..
పుస్తకాలతో పాటు అన్ని పాఠశాలలో అందుబాటులో..
ఎం ఆర్ పి కంటే అధిక రేటుకు అమ్మకాలు..
- ఆకర్షనియమైన ఆఫర్లు..
- సౌకర్యాలు లేవు.. సార్లు కన్నెతి చూడరు..
- విద్యాశాఖ అలసత్వం విద్యార్థులకు శాపమేనా..

**ఎండపల్లి, జులై 22 ( ప్రజాజ్యోతి):** సదువు సారేడు ఫీజులు బారేడు అన్నట్లు ఉంది ప్రయివేటు పాఠశాల తీరు.ఉన్నత చదువులు అంగట్లో అందుబాటులో ఉన్నాయి అన్నట్లు ఉంది ప్రయివేటు పాఠశాలల పనితీరు. జగిత్యాల జిల్లా ఎండపల్లి, ధర్మారం మండలల్లో ప్రయివేటు పాఠశాలల దందా మూడు పువ్వులు అరుకాయలుగా సాగుతుంది.




ఉన్నత చదువులు విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారాయి. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా తము పెట్టిందే సిద్ధాంతం అంటూ అధిక ఫీజులు వాసులు చేస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులకు పెను భారంగా మారింది. స్కూల్ మొదలు అడ్మిషన్ ల పేరుతొ వేలకు వెలు వాసులు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిబంధానల ప్రకారం పాఠశాలలో బుక్స్ అమ్మకూడదని ఆదేశాలు ఉన్న తమకేమి పట్టనట్లు ఎం ఆర్ పి కి మించి ఇష్టను సారంగా బుక్కులు అమ్ముతు లక్షలు గాడిస్తున్నారు. స్కూల్ యూనిఫామ్ లతో పాటు టై లు, బెల్ట్ లు, షు లు అన్ని అంగట్లో అందుబాటులో ఉన్నాయంటూ పవిత్ర పాఠశాలను అంగడి సంతగా మారుస్తున్నారు. ఇదంతా తెలిసిన విద్యాశాఖ అధికారులు సైతం తమకేమి పట్టనట్లు వ్యవహరించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ గోడును ఎవ్వరికో చెప్పుకోవాలో తెలియక సతమాతమౌతున్నారు.

2లో..

# పడకేసిన పారిశుధ్యం



**కొడిమ్యాల, జూలై 23,(ప్రజాజ్యోతి):** గ్రామాలు,పట్టణాల్లో పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలని,సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఓ వైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరిస్తున్న అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.

2లో..



# సీజనల్ వ్యాధుల పట్లా డి ఎం అండ్ హెచ్ ఓ రివ్యూ

**డాక్టర్ లవకుమార్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం**



**ఎండపల్లి, జూలై 23 (ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో డి ఎం అండ్ హెచ్ ఓ పర్యటించారు. మండలంలోని డెంగ్యూ పాజిటివ్ కేసులను, కోటిలింగల గ్రామంలో డయేరియా కేసు రివ్యూ చేశారు. ఎండపల్లి మండలం అంబారిపేట పి హెచ్ సి డాక్టర్ లవకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎండపల్లి మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లవకుమార్ మాట్లాడుతూ... గ్రామాలల్లో మలేరియా డెంగ్యూ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఎండపల్లి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని మేజర్ గ్రామం అయినందున గ్రామంలో రెండు వైపులా సిబ్బంది ని ఏర్పాటు చేసి ఇంటింటికి సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. ఐదు రోజులల్లో పూర్తి అయ్యో విధంగా క్యాంపులు నిర్వహించడం జరిగుతుందని వారికి ర్యాపిడ్ డెంగ్యూ, టెస్టులతో పాటు, డయాబెటిస్ షుగర్ బి పి టెస్టులు చేసి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జ్వరం కేసులు మలేరియా కేసులు డెంగ్యూ కేసులు ఏరియా వైజుగా కలెక్ట్ చేసుకుని హెల్త్ సూపర్ వైజారకి,విలేజ్ సెక్రటరీ కి తెలియ జేయడం జరుగుతుందని ఈ టెస్టులల్లో ఒ పి 62,డెంగ్యూ 17,మలేరియా 17 టెస్టులు నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ శ్రీనివాస్ ఎంపీవో శ్రీనివాస్, ఎంఎల్ హెచ్ ఎం రక్షిత, ఏఎన్ఎం పులి సునీత, విజయలక్ష్మి , ఎం గణేష్ ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, సూపర్ వైజర్ వి రమణవల్లి, ఆశా కార్యకర్తలు డి నర్మద , ఎం స్వప్న,కె జ్యోతి,ఎం స్వప్న డి సరస్వతి,విలేజ్ సెక్రటరీ ప్రభాకర్, గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పెండింగ్ జీతాలు, ఇతర సమస్యలు పరిష్కరించండి



**– లిలేదంటే సమ్మెలోకి పోతాం – బండారి శేఖర్ హెచ్చరిక**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని, పీఎఫ్ డబ్బులు కార్మికుల కథలో జమ చేయాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులకు ఐడి కార్డులు ఇవ్వాలని, కాంట్రాక్ట్ యాజమాన్యం యొక్క సూపర్వైజర్ లు వేధింపులు అరికట్టాలని తదితర సమస్యల పైన వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నవీన గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన డిఎమ్ఈ గారు కరీంనగర్ ప్రభుత్వ హాస్పటల్ సూపరెంటెంట్ గారితో, కాంట్రాక్ట్ యాజమాన్యంతో మాట్లాడినారు. సమస్య మరోసారి ఉత్పన్నమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెండింగ్ జీతాలు ఇతర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు.

హైదరాబాదులోని వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నవీన గారిని కలిసిన వారిలో ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్, కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ అధ్యక్ష, కార్యదర్శులు పిఅరుణ్, టి. కళావతి, ఉపాధ్యక్షులు పి. శారదా పాల్గొన్నారు.

# ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలి

**● వికలాంగుల సంక్షేమ సేవా సంఘం డిమాండ్**

**జమ్మికుంట,జూలై 23( ప్రజా జ్యోతి) :** ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలని వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని వికలాంగుల సంఘం లో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వికలాంగులపై చేసిన అనుచిత వాక్యాలు దివ్యాంగులకు రిజర్వేషన్ అవసరమా వాళ్లని మనం ఫైలెట్ గా సర్జన్ గా అంగీకరిస్తామా అని దివ్యాంగుల పట్ల వివక్ష పూరిత వ్యాఖ్యలు చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ ని దివ్యాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం భారత ప్రభుత్వం ఆమెపై కఠిన చర్యలు తీసుకురావాలని సమాజంలోని దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలాని, వేరే వారు కూడా ఇలా దివ్యాంగులపై సూటిపోటు మాటలు మాట్లాడకుండా చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మండల వికలాంగుల సంక్షేమ సేవా సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట దివ్యాంగుల సంఘం



అధ్యక్షులు నేరుపాటి రవి, ప్రధాన కార్యదర్శి శనిగరపు రమేష్,కోశాధికారి ముత్యాల రంగయ్య,సహాయ కార్యదర్శి పొన్నాల రాజయ్య, కార్యవర్గ సభ్యులు బండి రవి, వనపర్తి సాంబయ్య, కూచినపల్లి రాజభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

**రామగిరి, జూలై 23 (ప్రజాజ్యోతి) :**

ఆర్జీ–3 జీ.ఎం. కార్యాలయంలో మంగళ వారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.గురువయ్యను కార్పోరేట్ ఎన్విరాన్మెంట్ జనరల్ మేనేజర్ జె.వి.ఎల్.గణపతిలను ఆర్.జి–3 ఏరియా ఇంచార్జీ జీఎం ఎన్.రాధాకృష్ణ ఏరియాలోని వివిధ గనులు విభాగధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. కె.గురవయ్య సింగరేణి సంస్థలో సుమారు 42 సంవత్సరాల పాటు, జె.వి.ఎల్ గణపతి సుమారు 40 సంవత్సరాల పాటు వివిధ హెూదాలలో, వివిధ గని విభాగాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శనీయమని, గురువయ్య ఇదివరకు ఎప్పుడూ లేని విధంగా భద్రతా విభాగంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. అదేవిధంగా గణపతి వివిధ గనులకు సంబంధించి కేంద్ర పర్యావరణ విభాగం నుండి రావాల్సిన అనుమతులు తీసుకురావడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ–2 ఏరియా జీఎం ఎల్.వి.సూర్య నారాయణ, రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం కె.హెచ్.ఎన్.గుప్తా, రెస్క్యూ




విభాగం జీఎం కె.శ్రీనివాస రెడ్డి, ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఎస్వోటు జీఎం జి.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారులు కె.రాజేందర్, ఎన్.రమేష్, మధుసూధన్, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, అధికారులు కె.చంద్ర శేఖర్, బి.కర్ణ,రాజా రెడ్డి, ముప్పిడి రవీందర్ రెడ్డి, కాశీ విశ్వేశ్వర రావు, కె.ఐలయ్య, ఈ.లక్ష్మి నారాయణ ,బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర ప్రసాద్, రాజేశ్వరీ తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# కమిటీ ఏర్పాటుతో చర్చలకు వీలు


**రామగిరి, జూలై 23 (ప్రజాజ్యోతి) :**



లద్నాపూర్ భూ నిర్వాసితులు తమ ప్రయోజనాల కొరకై కమిటీ ఏర్పాటుతో చర్చలకు వీలవుతుందని మంథని ఆర్డీవో హనుమా నాయక్ తెలిపారు. మంగళవారం రామగిరి తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని లద్నాపూర్ గ్రామ సింగరేణి భూ నిర్వాసితులతో సమావేశం నిర్వహించారు. లద్నాపూర్ గ్రామంలో సింగరేణి సేకరిస్తున్న భూములలో గృహాలు కోల్పోతున్న వారికి ప్రయోజనాలు వర్తింపజేయుటకు, భూ నిర్వాసితులే ఒక కమిటీ నీ ఏర్పాటు చేసుకొని వస్తే జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి చర్చలు జరుపుటకు వీలుగా ఉంటుందని ఈ సమావేశంలో ఆర్డీవో హనుమా నాయక్ భూ నిర్వసితులకు సూచించారు. దీనిపై స్పందించిన భూ నిర్వాసితులు త్వరలోనే కమిటీ ఏర్పాటు చేసుకొని సంప్రదిస్తామని తెలిపారు.

# దొంగలు సంచరిస్తున్నారు..జాగ్రత్త:ఎస్సై

**కొడిమ్యాల,జూలై 23,(ప్రజాజ్యోతి):** మండలంలో దొంగలు సంచారం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలనికొడిమ్యాల ఎస్సై సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని నెలల నుండి మండలంలోని పలు గ్రామాలలో తాళం వేసిన ఇళ్లలో చొరబడి విలువైన ఆభరణాలు దోచుకొని వెళ్లడం జరిగిందని,తాజాగా కొడిమ్యాల గ్రామానికి చెందిన లతా రెడ్డి ఇంటిలో రెండున్నర తులాల బంగారు, నాలుగు తులాల వెండి ఆభరణాలను దోచుకున్నారన్నారు.
ఊర్లకు వెళ్తే పోలీసులకు సమాచారం అందించాలని విలువైన వస్తువులను భద్రపర్చు కోవాలని,విలువైన వస్తువులతో బహిరంగ ప్రదేశాలలో ఉండవద్దని సూచించారు.



# పురుగుల మందు సేవెంచి యువకుడి ఆత్మహత్య



**రామగిరి, జూలై 23 (ప్రజాజ్యోతి) :** పురుగుల మందు సేవెంచి ఆత్మహత్యకు పాల్పడి, చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. పోలీసులుతెలిపినవివరాలప్రకారం పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన ధనపునేని అనిల్(30) ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూ, మద్యానికి బానిసై గతంలో రెండు సార్లు ఆత్మహత్యకు పాల్పడి, సోమవారం కమాన్పూర్ మండలంలోని పేరపల్లి గ్రామ శివారులో గడ్డి మందు సేవించి మరో మరో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ నుండి మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మంగళవారం అనిల్ మరణించినట్లు తెలిపారు. మృతుని తండ్రి ధనపునేని నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం జెండా ఎగరాలి





**– పట్టణంలోని 13వార్డుల్లో ఎంఐఎంను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలి**
**– ఎంఐఎం పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి సమద్ బిన్ అబ్దాద్ పిలుపు**

**కోరుట్ల ప్రతినిధి జులై 23 (ప్రజాజ్యోతి)**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం పార్టీ జెండా రెపరెపలాడించాలనీ, అందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఎంఐఎం పార్టీ రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్లలో సమద్ బిన్ అబ్దాత్, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ తో కలిసి పర్యటించారు. కోరుట్ల పట్టణంలోని గజం బ్లాంకెట్ హాల్ ఇంఛార్జి సమద్ బిన్ అబ్దత్ ముందుగా కమిటీ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులతో సమావేశం అయ్యారు. అందరి అభిప్రాయ సేకరణ అనంతరం సభ్యత్వ నమోదు పుస్తకాలను పంపిణీ చేశారు. సభ్యత్వ నమోదు కోసం తాత్కాలిక అడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు. సభ్యత్వ నమోదును ప్రారంభించిన అనంతరం సమద్ బిన్ అబ్దాత్ మీడియాతో మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల లో ఎంఐఎం పార్టీ జెండా ఎగురవేయాలి అంటే ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలను తెలుసుకొని నిత్యం ప్రజల్లో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 20స్థానాల్లో పోటీ చేసేందుకు తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కసరత్తు చేస్తున్నారని చెప్పారు. పార్టీని జగిత్యాల జిల్లాలో సంస్థగతంగా, నిర్మాణపరంగా బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పదునైన మెట్టుగా శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. వివాదాల కతీతంగా, క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా పార్టీ సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు కీలక అంశాలపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కోరుట్ల కు మొట్ట మొదటిసారిగా విచ్చేసిన సమద్ బిన్ అబ్దాద్ కు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు కోరుట్ల పట్టణ కమిటీ నాయకులు పూలమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు యూనుస్ నదీమ్ మెట్పల్లి అధ్యక్షుడు అఖిలుద్దీన్ ప్రధాన కార్యదర్శి అక్రమ పాష, జగిత్యాల కౌన్సిలర్ రజియోద్దీన్, కోరుట్ల నాయకులు అబ్దుల్ రఫీ, నాయకులు రౌఫ్ రహమాన్, చాన్ భాయి, రహీం, మజ్ హర్, వాజిద్, ముశ్తాఖ్, ముజాహిద్, కలీమ్, హాఫీజ్, మొహసీన్, షాబద్ధీన్, మున్నా, సురేష్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, స్టడీ చైర్స్ పంపిణీ చేయాలి

- **పెండింగ్ లో ఉన్న ప్యాకెట్ మనీ విడుదల చేయాలి**
- **ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్**

జమ్మికుంట, జూలై23( ప్రజా జ్యోతి): హుజురాబాద్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టళ్లను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం రాత్రి జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం రామారపు వెంకటేష్ మాట్లాడుతూ హాస్టల్ మొదలై రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు కావాల్సిన వస్తువులు, పెండింగ్ లో ఉన్న ప్యాకట్ మని ఇవ్వకపోవడం గమనార్హం అన్నారు.ఎస్సీ1 హాస్టల్ గదులకు దోమల తెరలు లేవని దుప్పట్లు, నోట్ బుక్స్ ఇవ్వాలని ఎస్సీ2 హాస్టల్ విద్యార్థులకు దాదాపు మూడు సంవత్సరాలుగా రావాల్సిన ప్యాకెట్ మనీ రావడం లేదని అలాగే దుప్పట్లు, నోట్ బుక్స్, బుట్లు, పరుపులు, స్టడి ఛైర్స్ మరియు కొన్ని గదులలో వాటర్ లీక్ అవుతున్నాయని అటవస్తులు లేవని అధికారులు రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ హాస్టల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని




మెస్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ , కృష్ణ , అరుణ్, అనుదిప్, తదితరులు పాల్గొన్నారు

# రైతు బీమా పథకానికి దరఖాస్తులు ఆహ్వానం

- **రైతు భీమా చేర్పులు మార్పులకు జూలై 30**
- **రైతు భీమా దరఖాస్తు చివరి తేది ఆగస్టు5**

జమ్మికుంట, జూలై23( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన వ్యవసాయ పట్టా పాస్ పుస్తకం తో రైతు బీమా పొంది రైతుల పేర్లు మార్పులు చేర్పులు ఉంటే చేపించుకోవలని బూజునూర్ వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ రైతులను ఒక ప్రకటన లో కోరారు.. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ మాట్లాడుతూ బూజునూర్, వంతడుపుల,సీతంపేట,రచపల్లి,మలన్నపల్లి గ్రామాలలోని రైతులు రైతు బీమా పొంది రైతుల పేర్లు మార్పులు చేర్పులకు జూలై 30లోపు దరఖాస్తు చేసుకోవాలని, కొత్త పట్టా పాస్ బుక్ లు వచ్చిన రైతులు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలని రైతు పట్టా పాస్ బుక్ జిరాక్స్ తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ దరఖాస్తు తో పాటు అందజేయాలని దరఖాస్తుదారని వయసు 18 సంవత్సరాల నుండి 58 సంవత్సరాల గల వారు మాత్రమే అర్హులని దరఖాస్తులు ఆగస్టు 5 తేదీలోపు సమర్పించాలని తెలిపారు.



# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి**
**– సిఐ సురేష్ బాబు**

**కోరుట్ల ప్రతినిధి జులై 23 (ప్రజాజ్యోతి):** శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలని కోరుట్ల సిఐ సురేష్ బాబు అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం కోరుట్ల పోలీస్ సర్కిల్ పరిధిలోని పలు నేరాల్లో నిందితులుగా ఉండి, రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లు ఉన్న వారికి ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ లో హాజరు కావాలని, లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్న వారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.








# వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల సర్వే

**కోరుట్ల జులై 23 (ప్రజాజ్యోతి)**

కోరుట్ల పట్టణంలోని పురాతన దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కు సంబంధించిన పట్టా భూముల సర్వే నెంబర్లు 995,997, 1399/1, 1492,1499, 1555, 1521, గల భూములను మంగళవారం మండల సర్వేయర్ జి.కుమారస్వామి అలాగే ఎండోమెంట్ జోనల్ సర్వేయర్ పి.అనిల్ ఆధ్వర్యంలో డీజీపీఎస్ ద్వారా జాయింట్ సర్వే చేశారు. ఇక్కడ కోరుట్ల తహసిల్దార్ ఇటీయాల కిషన్ ఆలయ ఈవో విక్రం,నర్సయ్య, వివిధ ఆలయాల సిబ్బంది గంగాధర్,మనోహర్, రాజేందర్, గంగాధర్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**– పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి**
**– ఎస్ ఐ పబ్బా కిరణ్ కుమార్**




**మల్లాపూర్ జులై 23,ప్రజాజ్యోతి:** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలని మల్లాపూర్ ఎస్ ఐ పబ్బా కిరణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం మెట్ పల్లి పోలీస్ సర్కిల్ పరిధిలోని పలు నేరాల్లో నిందితులుగా ఉండి, రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లు ఉన్న వారికి ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ లో హాజరు కావాలని, లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్న వారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ముత్తారం జూలై ,23 (ప్రజా జ్యోతి)**

మంగళవారం రోజు మండలంలోని ఓడేడు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ రత్న కొమురయ్య భార్య పద్మ అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, పిఎసి చైర్మన్ అల్లాడి యాదగిరిరావు తో కలిసి పద్మ పార్థివ దేహానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కారనికి, విజిబుల్ పోలీసింగ్ కు, అధిక ప్రాధాన్యత ఇవ్వాలి







**కేసుల చెధనకు సాంకేతిక పరిజ్ఞానం,సీసీ కెమెరాలు ఉపయోగించాలి.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్...**

**సిరిసిల్ల: జులై 23 (ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం పోలీస్ అధికారులతో నేరసమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. సమస్యలతో స్టేషన్ కు వచ్చే ప్రజల ఫిర్యాదులు స్వీకరించి ఎలాంటి జాప్యం చేయకుండా వాటి పరిష్కారానికి, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.కేసుల దర్యాప్తులో ,నేరస్తులను పట్టుకోవటంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సీసీ కెమెరాలను ఉపయోగించి చేధించాలని అధికారులకు సూచించారు. కేసు నమోదయిన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని స్టేషన్ అధికారులు ప్రతి రోజు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని,దర్యాప్తులో వున్న కేసుల్లో బాధితులకు వీల్కెనంత వరకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. డిఎస్పీ స్థాయి, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు తరచు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను సందర్శింస్తూ స్టేషన్ పరిధిలో నమోదు అయ్యే నేరాలపై, తదితర అంశాలపై రివ్యూ చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్ల పట్ల,హిస్టరీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సోషల్ మీడియా నిఘా ఉంచి శాంతి భద్రతలకు విఘాతం కలిగిల పోస్ట్ చేసే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి క్రయ, విక్రయాలు,అక్రమ రవాణాపై నిఘా ఉంచి నిర్మూలిస్తూ,యువత గంజాయి బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నేరాల చెదనలో సీసీ కెమెరాల పాత్ర ప్రజలకు వ్యాపారస్తులకు తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలని,సిరిసిల్ల వేములవాడ పట్టణాల్లో 100 మంది కన్నా ఎక్కువ జనసంచారం ఉండే వ్యాపార ,వాణిజ్య సంస్థల్లో తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎంఫైర్స్మెంట్ యాక్ట్ లో భాగంగా సీసీ కెమెరాలు ఉండాలని,ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి తనిఖీ చేసిన సమయంలో సీసీ కెమెరాల లేకున్నా, పని చేయకున్న సంబంధిత యజమాని పై తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎంఫైర్స్మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, మురళి కృష్ణ, సి.ఐ లు కృష్ణ, మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మాధుకర్, శ్రీనివాస్, శ్రీలత, ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే

**ఐఎఫ్టియు**

**గోదావరిఖని , జులై 23 (ప్రజాజ్యోతి)**




సింగరేణి కి సంబంధించిన నిధులు దుర్వినియోగం చేయడం లో కాంగ్రెస్,టిఆర్ఎస్ లు రెండు దొందే దొందేనని ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఈదునూరి.రామకృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసంపల్లి రాజేందర్ మండిపడ్డారు.మంగళవారం గోదావరిఖని తిలక్ నగర్ ఆఫీస్ లో కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సి ఎస్ ఆర్ నిధులను గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ లాగే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. సింగరేణి ప్రభావిత ప్రాంత అభివృద్ధి కి కాకుండా, రూ.4 కోట్లను సివిల్స్ లో ప్రిలిమినరీ పరీక్ష పాసైన వారికి రూ.1 లక్ష చొప్పున ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.సింగరేణి కార్మికులకు మంచి నీరు, వైద్యం, విద్య , ఇతర సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యం విఫలమైందని విమర్శించారు.ఈ విషయంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ , ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి చోద్యం చూస్తున్నాయని విమర్శించారు.కార్మికులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని ,పెద్ద ఎత్తున ఆందోళన కి చేపడుతామని వారు హెచ్చరించారు .ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు జి.మల్లేశం,డివిజన్ ఉపాధ్యక్షుడు చింతల శేఖర్, ఐ ఎఫ్ టి యు డివిజన్ కార్యదర్శి సంబోజి.రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర పర్యవేక్షణ

**ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు**

**పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి**

**జగిత్యాల ప్రతినిధి : జులై 23 ( ప్రజాజ్యోతి ) :**

జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు ఉన్న వారికి మంగళవారం రోజున ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ... వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని వివరించారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద, మతపరమైన అల్లర్ల లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏదైనా నేరానికి పాల్పడిన వారు ఎంతటివారైనా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కి హాజరు అయిన వారి యొక్క వివరాలను, ఫోటోలను, సంతకలను తీసుకొని పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని సి ఐ లు, ఎస్ ఐ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మహాంకాళిమ్మ మాత ఆషాడ బోనాల ఉత్సవాలు

**గంభీరావుపేట్ పూసల సంఘం...**

**సిరిసిల్ల: జూలై 23(ప్రజా జ్యోతి)**





శ్రీ మహాలక్ష్మి. వరలక్ష్మి. సమేత మహాంకాళిమ్మ మాత ఆషాడ మాసం బోనాలు గంభీరావుపేట్ గ్రామనికి చెందిన అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వస్తున్న నేపథ్యంలో మంగళవారం పూసల సంఘం నుండి బోనాలు పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది.. గ్రామం లో వున్న ప్రజలు కుటుంబ సభ్యులు అందరు సుఖ: సంతోషాలతో ఆయుర ఆరోగ్యాలతో క్షేమం గా ఉండాలన్నీ. ఈ కాలంలో వర్షాలు మంచిగా కురువ్వాలని ఆ అమ్మవారి దైవకృప అందరికి ఉండాలన్ని అమ్మవారికి పూసల సంఘం నుండి పూజలు చేసి మొక్కులు చెల్లించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్మాణ వక్తలు మల్లుగారి నర్సాగౌడ్ ఆలయ పూజారి మేకర్తి శ్రీనివాస్ పూసల సంఘం జిల్లా అధ్యక్షులు ముద్రకొల ఆంజనేయులు, సంఘం అధ్యక్షులు ముద్రకొల రాజేశం, ప్రధాన కార్యదర్శి కావేటి అనిల్, కుమార్ కోశాధికారి గుడ్ల వెంకట్, రాములు గౌరవ అధ్యక్షులు కావేటి సత్యం, కుల సభ్యులు కావేటి దశరథ%శీ%, ముద్రకొల నర్సింలు, కావేటి దేవరాజు, మద్దివేని బాలరాజు, ముద్రకొల రమేష్, సత్యం, మద్దివేని దేవరాజు, రాకేష్, గుడ్ల శంకర్, శ్రీకాంత్, చేని మైసయ్య కుల సభ్యులు మహిళా సంఘ సభ్యురాలు తదితరులు పాల్గున్నారు..

# ప్రమాదానికి కారణమైన సింగరేణి అధికారులాపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలి

**– బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ డిమాండ్**

**రామగిరి, జూలై 23 (ప్రజాజ్యోతి) :** ఆర్జీ–3 ఏరియాలోని ఒసిపి–2లో జరిగిన ప్రమాదానికి కారణమైన సింగరేణి అధికారులాపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలనీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సెంటినరీ కాలనీ లో ఒసిపి–2లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఉప్పు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డిలతో కలిసి పరామర్శించారు. సింగరేణి అధికారుల తప్పిదలవల్లే ప్రమాదం జరిగిందని, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి తప్ప కార్మికుల రక్షణ, సంక్షేమాన్ని యాజమాన్యం మరిచిందన్నారు. కార్మికుల ప్రమాదానికి సింగరేణి అధికారులు బాధ్యత వహించాలని, బాధ్యులపై హత్య నేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు సింగరేణి వ్యాప్తంగా ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు వారి అర్హతకు తగ్గ ఉద్యోగం కల్పించాలన్నారు. బీజేపీ పార్టీ తరఫున ఈ సంఘటనను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఆయన వెంట పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, గొట్టముక్కల సురేష్ రెడ్డి, మెరుగు హనుమంతు గౌడ్, క్యాతం వెంకటరమణ, పెద్దపల్లి రవీందర్, రామగిరి మండల పార్టీ అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, తీగల శ్రీధర్, తోట్ల రాజు, కందుల రమేష్, రసూరి అరుణ్ తదితరులు పాలుగోన్నారు.



# ఫైర్ ఫైటర్ కార్మికులను సన్మానించిన బిఎంఎస్

**రామగిరి, జూలై 23 (ప్రజాజ్యోతి) :**
70వ బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా ఫైర్ ఫైటర్ కార్మికులను బీఎమ్మెఎస్ నాయకులు సన్మానించారు. మంగళవారం ఒసిపి-1లో ఆర్జీ-3 ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఫిట్ సెక్రెటరీ రాజమహేందర్ రెడ్డి బిఎంఎస్ జెండా ఎగురవేసిన అనంతరం ఫైర్ ఫైటర్ కార్మికులుగా పనిచేస్తున్న పదిమంది కార్మికులను అభినందన పత్రాలు అందించి శాలువాలతో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పిన్నమనేని వేణుగోపాల్ రావు, కేంద్ర కార్యదర్శి మాదాసు రవీందర్, ఆర్జీ-త్రీ బ్రాంచ్ కార్యదర్శి రౌతు రమేష్ లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రావు మాట్లాడుతూ సింగరేణిలో వేసవికాలంలో ఉష్ణోగ్రతను, పొగ, వేడిని తట్టుకుంటూ చేసిన వీరి సేవ మరువలేనిది అన్నారు. అదేవిధంగా విశ్వకర్మ జయంతికి రోజున అన్ని మైన్స్ ల మీద కార్మికులను సన్మాన



కార్యక్రమం తప్పకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి త్రీ కోశాధికారి వల్లెపు సురేష్, ఆఫీస్ కార్యదర్శి మామిడి స్వామి, ఏ ఎల్ పి పిట్ కార్యదర్శి పాక కృష్ణ, ఓసి టు పిట్ కార్యదర్శి మర్రి సంతోష్, ఏ ఎల్ పి అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ కందుల మహేష్, మినుగు సంతోష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# బదిలీ వర్కర్స్ కు వెంటనే పదోన్నతలు కల్పించండి

**సింగరేణి సి ఏం డి డైరెక్టర్ కు ఐఎన్టీయూసీ వినతి**

**గోదావరిఖని , జులై 23 (ప్రజాజ్యోతి)**

సింగరేణి లో 190/240 మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లకు వెంటనే జనరల్ మజ్దూర్ పదోన్నతులు కల్పించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. సంస్థ లో కొత్తగా ఉద్యోగం పొంది 2023 డిసెంబర్ 31 నాటికి 190/240 పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లకు ఇంకా జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెటర్స్ ఇవ్వలేదని, వారికి వెంటనే జనరల్ మజ్దూర్ ప్రమోషన్ లెట్టర్లు ఇవ్వాలని కోరారు. 2023-2024 ఆర్థిక సంవత్సరం ముగిసీ నెలలు గడుస్తున్నప్పటికీ లాభాల వాట ప్రకటించలేదని ఆరభించారు. వెంటనే లాభాల వాటా 35 శాతం ప్రకటించాలని, ఆగస్ట్ లో కార్మికులకు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.



# పాత పెన్షన్ ప్రస్తావన లేకపోవడం బాధాకరం

## బడ్జెట్ లో వేతన జీవులకు అన్యాయం

**జగిత్యాల ప్రతినిధి : జులై 23 ( ప్రజాజ్యోతి ) :** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ 2024-25 సంవత్సర బడ్జెట్ ను మంగళవారం లోక్ సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పాత పెన్షన్ గూర్చి ప్రస్తావన లేకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులను నిరాశపర్చిందని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో మార్పులు తెస్తామని చెబుతూనే పాత పెన్షన్ విధానం పై పల్లెత్తుమాట బడ్జెట్లో లేకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిరాశ కలిగించిందని బడ్జెట్లో పాత పన్నుల విధానంలో ఎలాంటి మార్పు చేయకుండా, కొత్త పన్నుల విధానంలో మాత్రమే మార్పులు చేయడం వల్ల వేతన జీవులకు ఎలాంటి ఊరట కలగలేదని ఉద్యోగుల ఇన్కమ్ టాక్స్ సంబంధించి పాత విధానం కంటే కొత్త విధానంలో పన్ను ఎక్కువగా చెల్లించాల్సి రావడంతో ఉద్యోగులు పాత విధానానికే మొగ్గు చూపుతున్నారు ఈ దఫా అయినా పాత విధానంలో పన్నులు చెల్లించే వారికి రాయితీ ఇస్తారని అందరూ ఆశించారు కానీ, వారికి నిరాశనే మిగులుస్తూ మరోసారి కొత్త పన్నుల విధానానికే రాయితీలు ప్రకటించడం ఉద్యోగులను అన్యాయం చేయడమే అని విమర్శించారువిద్యారంగానికి కేటాయింపులు బడ్జెట్లో 6 శాతం కేటాయించాల్సి ఉండగా, ప్రస్తుత బడ్జెట్లో 3.25 శాతం నిధులను మాత్రమే కేటాయించి ప్రభుత్వ విద్యారంగంకు ప్రాధాన్యత లేదన్నట్లు ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో నాలుగు కోట్లమందికి ఉద్యోగాలు కల్పిస్తామని గొప్పగా చెబుతున్న ప్రభుత్వం గడచిన పది సంవత్సరాల కాలంలో ఎన్ని ఉద్యోగాలు సృష్టించిందో కనీస ప్రస్తావన కూడా చేయలేదన్నారు. ద్రవ్యోల్బణం నాలుగు శాతంకి తగ్గిందని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి చెప్పారని, కాని,



దానికి అనుగుణంగా ధరలు తగ్గకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు ఉద్యోగ కల్పన, నైపుణ్యత, రంగాలకు ప్రాధాన్యత కలిగిన బడ్జెట్ గా ప్రస్తావిస్తూనే రంగాలకు ఎలాంటి రాయితీలు, సదుపాయాలు ప్రకటించలేదన్నారు. పాత పన్నుల విధానంలో ఏడు లక్షల వరకు ఎలాంటి పన్ను లేకుండా మినహాయింపచిచ్చే విధంగా పన్నుల స్లాబ్ విధానాన్ని సవరించాలని, కనీసం లక్ష రూపాయలు స్టాండర్డ్ డిటెక్షన్ గా మినహాయింపు లు ఉండాలని మధ్యతరగతి ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చేవిధంగా ప్రభుత్వం తక్షణం పాతపెన్షన్ పునరుద్ధరించే దానిపై ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు.

# అంతర్జాతీయ కుంగ్ ఫు పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**సుల్తానాబాద్, జూలై 23 ( ప్రజా జ్యోతి ):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ కుంగ్ ఫు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 21వ తేదీ ఆదివారం హైదరాబాదులో జరిగిన ఫస్ట్ అంతర్జాతీయ కుంగ్ ఫు చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్ సాండ విభాగంలో బంగారు పథకం సాధించగా జి హర్షవర్ధన్ సాండా, ఫార్మ్ విభాగంలో బంగారు పతకాలు సాధించారు. ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు, ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

# ఎమ్మెల్యే కేటీఆర్‌కు వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు




**తెలియజేసిన ముస్తాబాద్ మండల బిఆర్ఎస్వి నాయకులు**

**ముస్తాబాద్ జూలై 23(ప్రజాజ్యోతి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్వి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎండి నవాజ్ నేతృత్వంలో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు కేటీఆర్ పై గల అభిమానంతో తమ ఒంటిపై హ్యాపీ బర్త్డే కేటీఆర్ అన్న అనే అక్షరాలు రాసుకొని వినూత్నంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భరత్, నందు యాదగిరి, రమేష్, బిఆర్ఎస్వీ నాయకులు ప్రశాంత్, గుణశేఖర్, భాను, రాజు, మహేష్, ఆదిల్, అభిషేక్, సాయి, వికాస్, రమేష్, నరేష్ పాల్గొన్నారు.

# గ్రామ శాఖ అధ్యక్షుడి కుటుంబాన్ని పరామర్శ

**కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి**



**ముస్తాబాద్ జూలై 23(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగబాపురెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా బాపురెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కరీంనగర్ పార్లమెంట్ కోకన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి. ఈ సందర్భంగా చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి బాపురెడ్డి అందించిన సేవలను గుర్తు చేస్తూ బాపురెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముందస్తుగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ముస్తాబాద్ జూలై 23(ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ ఆధ్వర్యంలో ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెంగని మనోహర్ మాట్లాడుతూ కేటీఆర్ దేశంలోని యువతకు రోల్ మోడల్ గా నిలిచారని, ఐటీ రంగంలో చేసినటువంటి కృషి మరువలేనిదని, దేశ యువతకు భవిష్యత్తు మార్గ నిర్దేశం చేయాలంటే కేటీఆర్ లాంటి యువ నాయకుడు దేశస్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని యావత్ యువత కోరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, కంచం నరసింహులు, ఎండి జహంగీర్, కొత్తపల్లి నారాయణ, తాడేపు అనిల్, వకీల్, వంగూరి దిలీప్, కరెడ్ల మల్లారెడ్డి, కోడె శ్రీనివాస్, బర్కుటి శంకర్, పుల్లూరు శ్రీనివాస్, గాడిచర్ల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించాలి





**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సుల్తానాబాద్ జూలై 23 (ప్రజా జ్యోతి)**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుర్హాన్ మియాపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనీ తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయా,పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం , రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు.బుర్హాన్ మియాపేట గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గ్రామంలో గర్భిణులను 100 శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేసి, రెగ్యులర్ పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి చేయూత

**కొడిమ్యాల,జూలై 23,(ప్రజాజ్యోతి):**



మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మంకు బూదవ్వ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది.ఆమె కుటుంబాన్ని మంగళవారం స్థానికుడు కొలకాని సత్యం పరామర్శించారు. కుటుంబానికి 25 కిలోల బియ్యం, రూ.1000 నగదు అందజేశారు. లింగయ్య, అంజయ్య, స్వామి, మైసయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

# పంటల సాగుపై అవగాహన



**కొడిమ్యాల,జూలై 23,(ప్రజాజ్యోతి):** మండలం పూడూర్ గ్రామ రైతువేధికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో వానాకాలం పంటల సాగుపై మండల వ్యవసాయాధికారి జ్యోతి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వానాకాలంలో వివిధ పంటల సాగువిధానం,చీడపీడల నివారణ,ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించారు. దీంతోపాటు రైతులతో నేరుగా చర్చించి,వారి సందేహాలను నివృత్తి చేశారు. రైతునేస్తం కార్యక్రమంపై ప్రతి మంగళవారం రైతువేధికలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తదనంతరం ప్రభుత్వం అందించే రైతు రుణమాఫీ పై అవగాహన కల్పించారు..

# పిల్లల పౌష్టిక లోపం నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి





**గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సుల్తానాబాద్ జూలై 23 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో ఉన్న గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల వైద్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో ఉన్న పల్లె దవాఖాన, ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి , ప్రజలకు అందిస్తున్న వివిధ వైద్య సేవలపై ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గర్భిణీ మహిళను గుర్తించి 100% ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, ప్రతి గర్భిణీ మహిళ ఆరోగ్యాన్ని వైద్య శాఖ తరపున పక్కాగా ట్రాక్ చేయాలని, రెగ్యులర్ గా వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన మందులు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీలకు టీకాలు సకాలంలో అందించాలని అన్నారు. ఆర్.బీ.ఎస్.కే సిబ్బందితో సమానం చేసుకుంటూ పి.హెచ్.సి పరిధిలో పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పిల్లల ఎదుగుదల పరిశీలించాలని అన్నారు. పి.హెచ్.సి పరిధిలో పోషక లోపాలు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. దోమల వ్యాప్తి అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆశా కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తీసుకునే ఆహారం త్రాగునీరుపట్ల శ్రద్ధ వహించాలని ఆశా కార్యకర్తలు సూచించాలని కలెక్టర్ పేర్కొన్నారు పీ.హెచ్.సి పరిధిలో ఎన్.సి.డి సర్వే గురించి తెలుసుకున్న కలెక్టర్ అవసరమైన మేర బీపీ షుగర్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని, బీపీ, షుగర్ రోగులకు రెగ్యులర్ గా మందులు అందించి వారిని ఫాలో అప్ చేయాలని అన్నారు. అనంతరం ఎలిగేడులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణమాఫీ నిధులు సంబంధిత రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో పి.హెచ్.సి వైద్య అధికారి నెక్సీ క్రిస్టియానా, ఏఎన్ఎం లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐలో అప్రెంటీస్ షిప్ మేళ

**తంగళ్ళపల్లి జులై 23 (ప్రజా జ్యోతి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండెపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈనెల 25వ తారీఖున ఉదయం 10 గంటలకు అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ ఎస్. కవిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో మేధా సర్వో కంపెనీ తరపున ఎలక్ట్రిషన్ లో 100, ఫిట్టర్లో 70, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ లో 50 ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు. ఐటిఐ ఎలక్ట్రిషన్, వెల్డర్, పిట్టర్. డ్రాఫ్స్ మెన్ సివిల్ కోర్సులు చదివిన వారు అర్హులని, ఆసక్తి కల అభ్యర్థులు ఈనెల 25వ తేదీ ఉదయం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో తమ వర్జినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు తమ బయోడేటా ఫామ్ తో పాటు ఒక జత జిరాక్స్ కాపీలను సమర్పించవలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ నెంబర్ ను ౦919505674905 సంప్రదించాలని ఆమె కోరారు.

# స్వశక్తి మహిళా సంఘాల రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**మహిళా శక్తి కింద లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలి...**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సుల్తానాబాద్ జూలై 23 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం మహిళా శక్తి కింద చేపట్టిన వివిధ కార్యక్రమాలకు లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. మహిళా శక్తి కార్యక్రమం, స్వశక్తి మహిళా సంఘాల రుణాలు వంటి పలు అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాంకు లింకేజ్ రుణాలతో పాడి పశువుల యూనిట్ల పంపిణీ, పౌల్ట్రీ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మహిళా శక్తి కార్యక్రమం కింద ఎంపిక చేసిన లబ్ధిదారులు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, ఈ దిశగా వ్యాపార ధోరణితో ఎదగాలని ఉత్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాల రుణాల లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. మహిళ సంఘాల ఎన్.పి.ఏ రికవరి పై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మహిళా సంఘాలు బ్యాంకులకు రుణాలు చెల్లించే క్రమాన్ని అనుసరించి అందించే గ్రేడింగ్ సక్రమంగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గడువు లోగా పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్, ఎపిడి సత్యనారాయణ, ఎంపీడీవో వై భాస్కరరావు, తహసిల్దార్ స్వర్ణ, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఐకేపి ఎపిఎం సుధాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కోటగిరి, జూలై 23, ప్రజా జ్యోతి**

పోతంగల్ మండలంలోని పోచారం భాస్కర్ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొత్త పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి భాస్కర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అందరూ కార్యకర్తలు కోరుకున్నారు.

# గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం





**సుల్తానాబాద్, 23( ప్రజా జ్యోతి):**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్రెపల్లి వైద్యులు అనుదీప్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ పరిధిలోని 6 , 9 వార్డులలో వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 74 మంది ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంతేకాకుండా ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యురాలు సింధుజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని నీరు నిలువ లేకుండా చేసుకోవాలని కోరారు. నీటి నిల్వతో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు సంక్రమిస్తాయని పేర్కొన్నారు. ఇంటి ఆవరణలో ఎలాంటి పనికిరాని వస్తువులలో నీటి నిలువలను ఎప్పటికప్పుడు తీసివేసి శుభ్రంగా ఉంచాలని ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే జాగ్రత్తలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రెడ్డి తో పాటు రోజా ఏఎన్ఎం సరస్వతి వార్డు ఆఫీసర్లు వినోద్ శ్రావణ్ ఆశా కార్యకర్తలు పెరిక మరియమ్మ దామెర రమాదేవి కే స్వప్న రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల ఆల్ఫోర్స్ ( ఎన్ ఎస్ వి ) లో ఘనంగా బోనాల పండగ వేడుకలు





**పాల్గొన్న ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి**

**జగిత్యాల ప్రతినిధి : జూలై 8 ( ప్రజాజ్యోతి ) :**
జగిత్యాల జిల్లా మల్యాల %ఇ% రోడ్డు వద్ద గల ఆల్ఫోర్స్ ( ఎన్ ఎస్ వి ) స్కూల్ లో తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బోనాల పండగని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో డప్పు చప్పుల్లు,శివసత్తుల పునకాలు, పోతరాజుల విన్యాసాలతో బోనాలతో అమ్మ వారికి పూజ అనంతరం బోనాల వేడుకలను ప్రారంబించగా విద్యార్థులు చేసిన నృతాలు అలరించాయి. ఈ సందర్బంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ పండగ అయినటువంటి బోనాల ఉత్సవాలను ఆషాడమాసం లో జరుపుకుంటారని, బోనం అంటే భోజనం అని అర్థం ఆ బోనాన్ని ఆషాడమాసంలో అమ్మవారికి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తున్న సంప్రదాయం అని వర్షాలు సంవృద్దిగా కురవాలని,కుటుంబంలో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ బోనాల పండగ జరుపుకుంటారని అలాగే విద్యార్థులు చదువుతో పాటు



సంప్రదాయాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆల్ఫోర్స్ ( ఎన్ ఎస్ వి ) స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పట్ల చిన్నచూపు సహించరానిది

**తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షుడు బద్ధ సాయిలు**

**నిజామాబాద్ జూలై 23 ప్రజాజ్యోతి (బ్యూరో):** వికలాంగులను చిన్నచూపు చూడడం సరైన పద్ధతి కాదని తాము ఐఏఎస్ పైలెట్లు అనే విషయాల పైన ట్విట్టర్ లో పోస్ట్ చేసిన అతి ఖరీదైన ఐఏఎస్ అధికారిని స్మిత సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని వికలాంగులందరికీ క్షమాపణ చెప్పాలని నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బద్ధ సాయిలు అన్నారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులను మోసం చేస్తున్నాయని తాము కూడా సమాజంలో అందరితో సమానంగా జనాభా ప్రాతిపదికన ఒక రాజకీయ నాయకుని గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నామని అది మరిచి అతి ఖరీదైన టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెలిక్యాప్టర్లు తిరిగిన స్మితా సబర్వాల్ వికలాంగులను చిన్నచూపు చూస్తూ ఐఏఎస్ కి పనికిరారు విమానం నడపగలరా ఆపరేషన్లు చేయగలరా అని అడగడం సిగ్గుచేటని ఇకనైనా తాను చేసిన తప్పును తెలుసుకొని వికలాంగులకు క్షమాపణ చెప్పాలని వికలాంగులను సమాజంలో సకలాంగులుగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ వికలాంగుల వేదిక ప్రధాన కార్యదర్శి రౌండ్ల శ్రీనివాస్ సభ్యులు రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ నాయకులు
# ఎస్సై కి సన్మానం

**కోటగిరి, జులై 23, ప్రజా జ్యోతి**
కోటగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ హకీమ్ మంగళవారం ఎస్సై సందీప్ ను మొదటిసారి కలిసిన సందర్భంగా ఆయనకు పూలమాలతో శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఎస్సై ని మొట్టమొదటిసారిగా కలిశాను ఆయనతో కొన్ని గ్రామ సమస్యలు విషయాలు మాట్లాడాలని ఉద్దేశంతోనే ఆయనను కలవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మర్పల్లిలో జిల్లా అదనపు కలెక్టర్
# విస్తృత తనిఖీలు

**ఆర్మూర్,జూలై 23 (ప్రజా జ్యోతి)**





కమ్మర్పల్లి మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మంగళవారం పర్యటించి విస్తృత తనిఖీలు చేశారు. కస్తూరిబా బాలికల పాఠశాల,ప్రజా పాలన సేవ కేంద్రం, కమ్మర్పల్లిలో పల్లె ప్రకృతి వనం,నాగపూర్ లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆకస్మికంగా సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా కమ్మర్పల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నాగపూర్ వరద కాలువ ప్లాంటేషన్లో మొక్కలు నాటారు.... కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రాజ శ్రీనివాస్ ఏపీవో విద్యానంద్ కమ్మర్పల్లి గ్రామ సెక్రెటరీ శాంత కుమార్ మండల టిఏ మంజుల రాణి,ఫీల్డ్ అసిస్టెంట్ రమా నాగపూర్ గ్రామ సెక్రెటరీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



